batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

25 నవంబర్ 2026
బుధవారం

తాజా వార్తల సద్దిమూట

కుటుంబ సభ్యులతో

కార్తీక పౌర్ణమి వేడుకల్లో కవిత

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత నిజామాబాద్ లో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. మంగళవారం నిజామాబాద్ లో తమ నివాసంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కార్తీక దీపాలు వెలిగించారు. ప్రతి యేడాదిలాగే నీలకంఠేశ్వరాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు.

– నిజామాబాద్, బతుకమ్మ



2 లో



- నామినేటేడ్ పదవులు దక్కేది ఎవరికో
- నుడా డైరెక్టర్ల పదవులు భర్తి చేయకా రెండేళ్లు
- నిజామాబాద్ ఎఎంసీ పాలకవర్గం ఖరారు రెపో మాపో..
- ఆలయ పాలకమండళ్ల నియమాకాలకు సార్ ఆశీర్వాదం తప్పనిసరి
- పార్టి క్యాడర్ కంటే పెద్ద లీడర్ల ప్రాపకం ఉంటేనే పోస్టులు

అధికార పదవులు పార్టీ నాయకులకా.. వలస వచ్చిన వారికా ..?

2

దశాబ్ధం తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టిలో పార్టి కార్యకర్తల, ద్వితియ శ్రేణి నాయకుల కష్టాలను గుర్తించే వారు కరువయ్యారు అనే టాక్ నడుస్తుంది. పదేళ్ల వరకు పార్టి పవర్ లో లేకున్న పార్టి జెండాను నమ్ముకుని పనిచేసిన వారి కంటే లీడర్ల నీడలో ఉన్న వారికి పదవులు దక్కుతాయని చర్చ జరుగుతుంది. తాజాగా కార్పొరేషన్ చైర్మెన్ పదవుల కాలపరిమితి ముగిసింది. వారికి రెన్యూవల్ చేస్తారా లేక కొత్తవారిని నియమిస్తారా అనే చర్చ జరుగుతుంది.డిసీసీబి అంశం ఇంకా న్యాయస్థానాల చుట్టు గిరికిలు కోడుతోంది.

– నిజామాబాద్, బతుకమ్మ



సీఎంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

ప్రత్యేక భేటీ

అభివృద్ధి పనులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి

2 లో

ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి,ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గంలో పలు కీలక అభివృద్ధి పనులకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

– ఎల్లారెడ్డి, బతుకమ్మ

గోవింద.. గోవిందా..



- నింబచల లక్ష్మీనరసింహ గోవిందా...
- గోవింద నామస్మరణతో మార్మోగిన నింబాచలం..
- వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం
- స్వామివారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తజనం
- ఘనంగా శ్రీలింబాద్రిగుట్ట జాతర



నింబచల లక్ష్మీనృసింహస్వామి గోవింద..... గోవిందా అనే శ్రీహరి నామ స్మరణతో లింబాద్రిగుట్ట మారుమ్రోగింది.

– భీమ్‌గల్, బతుకమ్మ

5 లో



అధికార పదవులు పార్టీ నాయకులకా... వలస వచ్చిన వారికా ?

ఐడిసిఎంఎస్ ను మార్క్ ఫేడ్ లో విలీనం అనే కసరత్తు జరుగుతుంది. ఇక మార్కెట్ కమిటిల పాలకవర్గాలు కాలం ముగియడంతో కొత్తవారిని నియమాకానికి యత్నాలు మొదలయ్యాయి. ఆలయాల పాలకమండళ్ళకు కూడా కొత్త వారి నియమాకం అనివార్యమైంది. జిల్లా గ్రంథలయ సంస్థల నియమాకాలకు కాలం అసన్నమైంది. కాని కాంగ్రెస్ పార్టిలో పదవుల పందేరం పార్టి కోసం కష్టపడి పనిచేసిన వారికా లేక వసల వచ్చిన వారికి దక్కుతాయా అనే చర్చ జరుగుతుంది. పదేళ్ళు అధికారం లేకున్న సొంత డబ్బులు ఖర్చు చేసుకుని పార్టిని బ్రతికించిన వారి కంటే గతంలో బిఆర్ఎస్ లో ఫదవులు అనుభవించి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వలస వచ్చిన వారికి ప్రాధన్యత ఇస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇటివల జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో ఇదే నిజమైందని కాంగ్రెస్ క్యాడర్ వాపోతుంది..

2023 డిసెంబర్ 8న కాంగ్రెస్ పార్టి అధికార పగ్గాలు చెపట్టి అప్పుడే మూడేళ్లకు చెరువలో ఉంది. గవర్నమెంట్ ఫాం చేయగానే తోలుత ఎమ్మెల్యే టికేట్లను త్యాగం చేసిన వారికి కార్పొరేషన్ పదవులు, మార్కెట్ కమిటిల పగ్గాలు, నుడా, ఆలయాల పాలక మండలిల పదవులు దక్కాయి. ఉమ్మడి జిల్లాలో 5 కార్పోరేషన్ పదవులు దక్కాయి. వాటి గడవు కూడా ముగిసిపోయి వారు మాజీలు అయ్యారు. ఇదే కోవలో డిసీసీబి, మార్కెట్ యార్డుల పదవులు అందుకున్న వారి కాలపరిమితి ముగిసింది. రెండేళ్ళ క్రితం నిజామాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ ఆధార్టి (నూడా) చైర్మెన్ పదవిని భర్తి చేసిన డైరెక్టర్ ల పోస్టులు భర్తి చేయడానికి లీడర్ల మద్య సఖ్యత లేకుండానే గడిచిపోతుంది. ఇక ఆలయాల పాలక మండళ్ళలో నియమించిన వారి కాల పరిమితి ముగిసిపోయింది. ఈ ఎడాధి జరిగిన పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో పార్టి నాయకులు, కార్యకర్తల కంటే ప్రతిపక్షల పార్టిల నుంచి వచ్చిన జంప్ జీలానీలకు ఇచ్చిన గౌరవం పార్టి నాయకులకు దక్కలేదని అంటున్నారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అధికారంలో ఉన్న ప్రతిపక్షలకు దిటుగా పంచాయతీ, బల్దియా ఎన్నికలలో సీట్లు గెలుచుకోలేదని, ఇతరులపై ఆదారపడి పాలకవర్గాలను కోలువుదిరాయి అంటున్నారు కార్యకర్తలు, నాయకులు. తాజాగా పదవుల పందేరం జరిపేందుకు కసరత్తు జరుగుతుండగా తమకు ఈ సారి ఐనా న్యాయం జరుగుతుందా అనే సందేహలు వ్యక్తం అవుతున్నాయి.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఐదుగురు కాంగ్రెస్ పార్టికి ఎమ్మెల్యేలు ఉన్నారు. ఓక ఎమ్మెల్సీ, ఇద్దరు ప్రభుత్వ సలహదారులు, ఒక ప్రధాన సలహదారులు ఉన్నారు. పేరుకు అధికార పార్టి లీడర్లు అయిన ఎవ్వరికి వారు యమునా తీరు అన్న చందంగా ఉంది అధికార పార్టి లీడర్ల పరిస్థితి అని క్యాడరే బహిరంగంగా వాఖ్యనిస్తున్నారు. ప్రభుత్వం ఎర్పడి మూడేళ్లు గడిచిన ఉమ్మడి జిల్లాలో అపార్టి నుంచి జరుగుతున్న ఐకాన్(మోడల్) గా ఓక్క పని జరుగలేదు అనే పార్టి క్యాడర్ అవేధన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు తప్పితే జిల్లాలో పార్టి పేరును, ప్రభుత్వం పేరును అధర్మం అని చెప్పే పనులు లేవని వాపోతున్నారు.ఇక పదవుల పంపిణికి వచ్చే సరికి తమను నమ్ముకుని ఉన్నవారికి పదవులు ఇవ్వాలా పార్టి క్యాడర్ కు పోస్టులు ఇవ్వాలా అంటే లీడర్ సార్లు తమ సొంత నిర్ణయాలకు ప్రాధన్యత ఇస్తున్నారని అంటున్నారు కట్టర్ కాంగ్రెస్ కార్యకర్తలు. లీడర్లు సార్ లు అయ్యారని వారి వద్ద పదవుల కోసం ప్రదక్షినలు చేసిన లాభం లేదంటున్నారు. లీడర్లు, సార్లు జంప్ జిలానీలకు ఇచ్చిన ప్రాధన్యత పార్టిని పట్టుకుని పనిచేస్తు ఇతర పార్టిలకు వెళ్లనివారికి అన్యాయం జరిగిందంటున్నారు. కోత్తగా చేసే పదవులు భర్తిలో పార్టిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న వారికి అవకాశం ఇవ్వాలని అప్పుడే భవిష్యత్తులో పార్టి మనగలుగుతుందంటున్నారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు. తమ పార్టి గెలువలని,రాహుల్ ప్రధాని కావాలని, తమ లీడర్ కోసం ఎన్నోత్యాగాలు చేసిన వారిని గుర్తించి పదవులు ఇస్తామని చెప్పే అభయ హస్తం కొసం పార్టి కార్యకర్తలు అశగా ఎదురు చూస్తున్నారు.

నేటి నుంచి డిసెంబర్ 30 వరకు

అగ్రిగోల్డ్ బాండ్ల ధృవీకరణ

నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ , కామారెడ్డి ఉమ్మడి జిల్లాల్లోని 6,808 అగ్రి గోల్డ్ బాధితుల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి బాండ్ల ధ్రువీకరణ చేయనున్నాట్లు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.అగ్రిగోల్డ్ డిపాజిటర్ల అసలు బాండ్లు, నగదు రసీదుల ధృవీకరణ, నమోదు ప్రక్రియను నవంబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు తెలంగాణ నేర పరిశోధన విభాగం- సీఐడీ తెలిపింది. ఇందులో భాగంగా నిజామాబాద్ , కామారెడ్డి జిల్లాలకు చెందిన బాధితుల కోసం నిజామాబాద్‌లోని విజయ టాకీస్ ఎదురుగా ఉన్న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేక ధృవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు. బాధితులకు త్వరితగతిన న్యాయం, ఉపశమనం కల్పించే లక్ష్యంతో సీఐడీ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 30, 2026 వరకు మండలాలవారీగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పని దినాల్లో ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ధృవీకరణ కొనసాగుతుందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని 15 మండలాలకు చెందిన 3,779 మంది, కామారెడ్డి జిల్లాలోని 12 మండలాలకు చెందిన 3,029 మంది కలిపి మొత్తం 6,808 మంది బాధితుల కోసం ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం నోడల్ అధికారి సీహెచ్. అజయ్, సీఐ, సీసీఎస్‌ను 8712659823 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

నిజామాబాద్ జిల్లా మండలాలవారీ షెడ్యూల్

- నవంబర్ 25 --- ఆలూరు
- నవంబర్ 26 --- ఆర్మూర్
- నవంబర్ 27 --- బోధన్
- నవంబర్ 28 --- ధర్పల్లి
- నవంబర్ 30 --- డిచ్‌పల్లి
- డిసెంబర్ 1 --- జక్రాన్‌పల్లి
- డిసెంబర్ 2 --- కమ్మర్‌పల్లి
- డిసెంబర్ 3 --- మాక్లూర్
- డిసెంబర్ 4 --- నందిపేట్
- డిసెంబర్ 5 --- నవీపేట్
- డిసెంబర్ 7 --- నిజామాబాద్ రూరల్
- డిసెంబర్ 8 --- సిరికొండ
- డిసెంబర్ 9 --- వేల్పూర్
- డిసెంబర్ 10 --- వర్ని
- డిసెంబర్ 11 --- ఎడపల్లి

కామారెడ్డి జిల్లా మండలాలవారీ షెడ్యూల్

- డిసెంబర్ 14 --- బాన్సువాడ
- డిసెంబర్ 15 --- బీబీపేట్
- డిసెంబర్ 16 --- దోమకొండ
- డిసెంబర్ 17 --- జుక్కల్
- డిసెంబర్ 18 --- కామారెడ్డి
- డిసెంబర్ 19 --- లింగంపేట్
- డిసెంబర్ 21 --- మాచారెడ్డి
- డిసెంబర్ 22 --- నిజాంసాగర్
- డిసెంబర్ 23 --- పిట్లం
- డిసెంబర్ 24 --- రాజంపేట
- డిసెంబర్ 28 --- రామారెడ్డి
- డిసెంబర్ 29 --- తాడ్వాయి

నిర్ణీత తేదీల్లో హాజరుకాలేకపోయిన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల బాధితులకు డిసెంబర్ 30న ధృవీకరణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ధృవీకరణకు తీసుకురావాల్సిన పత్రాలు

అసలు బాండ్లు, నగదు రసీదులను పరిశీలన కోసం మాత్రమే చూపించాలని, వాటిని అధికారులకు సమర్పించాల్సిన అవసరం లేదని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

డిపాజిటర్ జీవించి ఉన్నట్లయితే

1) అసలు బాండ్ లేదా నగదు రసీదు.
2) స్వీయ ధృవీకరణ చేసిన బాండ్ లేదా రసీదు కలర్ జిరాక్స్.
3) ఆధార్, పాన్ కార్డుల జిరాక్స్ ప్రతులు.
4) పేరు, ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్సీ కోడ్ స్పష్టంగా ఉన్న బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్.
5) తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటో.
6) మొబైల్ నంబర్, బ్యాంక్ ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నంబర్.
7) తెలిసినట్లయితే ఏజెంట్ వివరాలు.

డిపాజిటర్ మరణించి, నామినీ జీవించి ఉన్నట్లయితే

1) పరిశీలన కోసం అసలు బాండ్ లేదా రసీదు.
2) నామినీ సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్.
3) డిపాజిటర్ మరణ ధృవీకరణ పత్రం.
4) నామినీ ఆధార్, పాన్ కార్డుల ప్రతులు.
5) రేషన్ కార్డు లేదా కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం.
6) నామినీ బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్.
7) నామినీ ఫోటో, బ్యాంక్ ఖాతాకు అనుసంధానమైన మొబైల్ నంబర్.

డిపాజిటర్ , నామినీ ఇద్దరూ మరణించినట్లయితే

1) పరిశీలన కోసం అసలు బాండ్ లేదా రసీదు.
2) చట్టబద్ధ వారసుడు సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్.
3) డిపాజిటర్, నామినీ మరణ ధృవీకరణ పత్రాల అసలు, జిరాక్స్ ప్రతులు.
4) వారసుని ఆధార్, పాన్ కార్డుల ప్రతులు.
5) చట్టబద్ధ వారసుల ధృవీకరణ పత్రం లేదా కుటుంబ ధృవీకరణ పత్రం అసలు, జిరాక్స్ ప్రతులు.
6) వారసుని బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్.
7) వారసుని ఫోటో, మొబైల్ నంబర్.
డిపాజిటర్ జీవించి ఉండి స్వయంగా హాజరుకాలేని పరిస్థితుల్లోడిపాజిటర్ తరఫున హాజరయ్యే కుటుంబ సభ్యులు కింది పత్రాలను తీసుకురావాలి:

1) డిపాజిటర్ అసలు బాండ్.
2) డిపాజిటర్ సంతకం చేసిన బాండ్ కలర్ జిరాక్స్.
3) డిపాజిటర్ ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు, ఫోటో
4) డిపాజిటర్ ఇచ్చిన అధీకృత లేఖ.
5) హాజరయ్యే కుటుంబ సభ్యుని గుర్తింపు పత్రం.
6) డిపాజిటర్‌తో కుటుంబ సంబంధాన్ని నిరూపించే పత్రం.

ఏజెంట్ల ద్వారా సమర్పించే వారికి సూచనలు

ఏజెంట్ల ద్వారా సమర్పించే వారు ప్రతి అసలు బాండ్‌తో పాటు దాని కలర్ జిరాక్స్‌ను చూపించి, ప్రతి బాండ్ గుర్తింపు సంఖ్యను విడివిడిగా నమోదు చేయాలని సూచించారు. తమ ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు, ఫోటో, మొబైల్ నంబర్‌తో పాటు తప్పనిసరిగా ఏజెంట్ కోడ్‌ను సమర్పించాలని తెలిపారు.పత్రాల పరిశీలన అనంతరం అధికారులు స్వీకరణ రసీదు అందజేస్తారని పేర్కొన్నారు. ఏజెంట్ వివరాలు తెలియని పక్షంలో దరఖాస్తు ఫారమ్‌లో 'తెలియదు / అందుబాటులో లేదు' అని పేర్కొనవచ్చని సీపీ తెలిపారు.

సీఎంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక భేటీ

కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులలో ఇప్పటికే అవ సరమైన ఆర్థిక ఆమోదం లభించిన నేప థ్యంలో మంత్రివర్గ ఆమోదం కోసం ఎదురుచూస్తున్న ఈ కీలక పనులకు వెంటనే క్యాబినెట్ ఆమోదం కల్పించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎల్లారెడ్డిలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు: నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు ఎల్లారెడ్డిలో నూతన ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయ నూతన భవనం సుమారు రూ.కోట్ల వ్యయంతో నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.నాగిరెడ్డిపేట ,ఎల్లారెడ్డిలో నూతన ఎంపీడీవో కార్యాలయ భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గాంధారి మండల పరిధిలోని బాన్సువాడ–ఉప్పల్‌వాయి రహదారిపై ఉన్న హై లెవల్ బ్రిడ్జిల (పునర్నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా తక్షణమే పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.తాడ్వాయి మండలం యెర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని వివరించారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రతిపాదించిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదిత అభివృద్ధి పనులకు సకాలంలో అనుమతులు మంజూరు ?నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు అనితెలిపారు.

గురునానక్ దేవ్ జి శోభయాత్ర ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సిక్కు మత వ్యవస్థాపకులు గురునానక్ దేవ్ జి 557వ జయంతిని పురస్కరించుకొని ఇందూరులోని సిక్కు సోదరులు నిర్వహించిన శోభాయాత్రలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుడిని నిరంతరం స్మరించాలని, సత్యమార్గంలో జీవించాలని, సంపాదించిన దానిలో కొంత భాగం పేదలకు అందించాలని చెప్పిన బోధనలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు జస్పాల్ సింగ్, బాబీ సింగ్, కార్పొరేటర్లు మల్కాయ్ మహేందర్, బంటు ప్రీతి ప్రవీణ్, నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, సిక్కు మత పెద్దలు పాల్గొన్నారు.



సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల రీసర్వే ప్రక్రియ

భూ హద్దులు, సమగ్ర వివరాలతో భూధార్ నెంబర్ల కేటాయింపు

అనంతగిరిలో రీకలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే ప్రక్రియ పరిశీలన



నవీపేట్, బతుకమ్మ : భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలనే సదాశయంతో స్వతంత్ర భారతదశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూముల రీసర్వే ప్రక్రియను నిర్వహిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని స్పష్టం చేశారు. సెలవు దినం అయిన ప్పటికీ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం నవీపేట మండలం అనంతగిరి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ రాజాగౌడ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. రీసర్వే పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల హద్దులను నిర్ధారించడం, భూ విస్తీర్ణాన్ని కొలవడం, రెవెన్యూ రికార్డులతో వివరాలను సరిపోల్చడం తదితర ప్రక్రియలను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ యజమానుల వివరాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, హద్దులు తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని, ఒక్క అంగుళం స్థలం కూడా వదిలిపెట్టకుండా రీ సర్వే జరపాలని అధికారులకు సూచించారు. భూ యజమానులకు ముందస్తు సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేయాలని, భూముల హద్దులు, విస్తీర్ణంపై వారికి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డులు మరింత కచ్చితత్వంతో అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్‌లో భూ వివాదాలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ సూచించారు. రీ సర్వే జరిపిన మీదట భూ హద్దులు, సమగ్ర వివరాలతో కూడిన మ్యాప్ తో ఆధార్ తరహాలో భూధార్ నెంబర్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రీ సర్వే ప్రక్రియకు రైతులు, భూ యజమానులు సహకరించాలని సూచించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్ వెంకటరమణ, స్థానిక సర్పంచ్ సుమలత, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి..

ముస్తాబాద్, బతుకమ్మ:రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్‌లో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో మణికుమార్ రెడ్డి (కస్తూరి మహేందర్ రెడ్డి) అక్కడిక క్కడే ప్రాణాలు కోల్పోగా,తీవ్రంగా గాయపడిన భరత్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే రాత్రి 2 గంటల సమయంలో చికిత్స పొందుతూ భరత్ కూడా తుదిశ్వాస విడిచాడు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో యువకుడు జశ్వంత్ ప్రస్తుతం సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నాడు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడంతో బందనకల్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మణి కుమార్ ఎర్రవెల్లిలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో అటెండర్‌గా పనిచేస్తున్నారు. మణికుమార్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ మహేష్ గితే ఆస్పత్రిని సంద ర్శించారు.కేసీఆర్ దిగ్భ్రాంతి.. కుటుంబానికి భరోసా....ఈ విషాద ఘటనపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కస్తూరి మహేందర్ రెడ్డి మృతి వార్త తెలిసిన వెంటనే ముస్తాబాద్ మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావుతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఆ కుటుంబానికి అన్ని విధాలా అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో అటెండర్ మణికుమార్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం



మణి కుమార్ ఫైల్



భరత్ ఫైల్ ఫోటో

చేశారు. మణి కుమార్ మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దంపతులు, కేసీఆర్ సతీమణి శోభమ్మ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియలను దగ్గరుండి నిర్వ హించాలని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌కు , ముస్తాబాద్ మాజీ జెడ్పీటీసీ శరత్ రావుకు కేసీఆర్ సూచించారు. ఎర్రవెల్లి నివాసంలో కొన్నేళ్లుగా అటెండర్ గా పనిచేస్తున్న మణికుమార్ కుటుంబంలో ఒకడిగా కలిసిపో యారని,అకాల మరణం మమ్మల్ని ఎంతగానో కలచివేసిందని శోభమ్మ,శైలిమ,హిమాన్ను ఆవేదన వ్యక్తం చేశారు

తడిహిప్పర్గ వాసి రాజు జుబరేకు డాక్టరేట్

వచన సాహిత్యంపై విశేష పరిశోధనకు కిత్తూరు రాణి చెన్నమ్మ వర్సిటీ గుర్తింపు

అభినందనలు తెలిపిన ప్రముఖులు,సాహితీవేత్తలు

మద్నూర్, బతుకమ్మ:కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తడిహిప్పర్గ గ్రామానికి చెందిన ప్రముఖ శరణ సాహిత్య పరిశోధకులు రాజు బసవంతరావు జుబరేకు డాక్టరేట్ (పీహెచ్.డి.) లభించింది. వచన సాహిత్యంపై ఆయన చేసిన విశేష పరిశోధనకు గాను కర్ణాటకలోని కిత్తూరు రాణి చెన్నమ్మ బెల్గాం విశ్వవిద్యాలయం ఇటీవల పీహెచ్.డీ. పట్టాను ప్రకటించింది. ఈ విశ్వవిద్యాలయ మరాఠీ విభాగాధిపతి ప్రొ. డా. చంద్రకాంత్ వాఘ్మారే మార్గదర్శకత్వంలో మరాఠీలో అనువదించబడిన కన్నడ వచన సాహిత్యంలోని జీవన విలువలు: ఒక విమర్శనాత్మక అధ్యయనం అనే అంశంపై రాజు జుబరే సమర్పించిన పరిశోధనా పత్రానికి ఈ గుర్తింపు దక్కింది. ఆయన ప్రాథమిక మౌఖిక పరీక్షకు (ప్రీ-వైవా) బాహ్య పరీక్షకులుగా సావిత్రీబాయి ఫూలే పూణే విశ్వవిద్యాలయం మరాఠీ విభాగాధిపతి ప్రొ. డా. తుకారాం రోంగ్టే హాజరయ్యారు.
సాహిత్య రంగంలో విశేష కృషి: మరాఠీ,కన్నడ భాషల్లో పండితులైన రాజు జుబరే శరణ సాహిత్యానికి సంబంధించి ఇప్పటివరకు 17 స్వతంత్ర గ్రంథాలు,10అనువాద గ్రంథాలు,10 సంపాదకీయ గ్రంథాలను ప్రచురించారు. బసవపథ్,అక్షరగాథ,అంధశ్రద్ధా నిర్మూలన వార్తాపత్ర,మాఝీ మరాఠీ వంటి పత్రికలతో పాటు తరుణ్ భారత్,సకాళ్,సంచార్ తదితర దినపత్రికల్లో ఆయన రాసిన అనేకం వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం మహారాష్ట్ర బసవ పరిషత్ (భాల్కీ) తరపున మరాఠీలో ప్రచురితమయ్యే గ్రంథాలకు సమన్వయకర్తగా ఆయన సేవలందిస్తున్నారు.
గురువుల ఆశీస్సులతోనే



సాధ్యమైంది:
తాను సాధించిన ఈ విజయానికి గురువులు ,తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు,మిత్రుల ప్రోత్సాహమే కారణమని రాజు జుబరే పేర్కొన్నారు. పరమపూజ్య డా. బసవలింగ పట్టద్దేవరు,పూజ్య గురుబసవ పట్టద్దేవరుల ఆశీస్సులు,మార్గదర్శకత్వంలోనే తన సాహిత్య ప్రస్థానం కొనసాగుతోందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
పలువురి అభినందనలు:
గ్రామానికి చెందిన వ్యక్తికి పీహెచ్.డి. పట్టా లభించడంపై పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. సంస్థ నిర్వాహకులు మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ బసవరాజ్ మొళ్గిరే,రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మాజీ అధ్యక్షులు శశిధర్ కోసంబే,డా. చంద్రకాంత్ వాఘ్మారే,డా. వినోద్ గైక్వాడ్,ప్రొ. డా. మనీషా నేసర్కర్,డా. మైజోద్దీన్ ముతాలిక్,డా. సంజయ్ కాంబ్లే,డా. సుధాకర్ జోగ్లేకర్,కుమారి కల్పనా రాయజాదవ్,శ్రీ బి. ఎం. పాటిల్,ప్రొ. ఆర్. ఎం. కరడిగుద్ది,రాజశేఖర్ తంబాకే,యశ్ ఆంబోలే,సుభాష్ మహాజన్,డా. నళిని వాఘ్మారే,డా. సచ్చిదానంద్ బిచేవార్,డా. రవీంద్ర బెంబరే,డా. ఎం. ఇ. తంగావార్,చెన్నవీర్ భద్రేశ్వరమఠ్ ,పండిట్ శివప్ప ఖకే గురూజీ ,శివానంద్ దాప్పేద్దర్,అడ్వకేట్ శివానంద్ హైబత్‌పురే,రామచంద్ర యెర్మాళే సోదరులు దత్తాత్రేయ జుబరే,శివాజీ జుబరే,వీరభద్ర జుబరేలతో పాటు శరణ సాహిత్య అభిమానులు ,సామాజిక ఉద్యమకారులు ఆయనకు అభినందనలు తెలిపారు

నకిలీ డెత్ సర్టిఫికెట్ల కుంభకోణం

ఐదుగురు అరెస్ట్.. పరారీలో ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోసం గాలింపు.

ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగుల పాత్రపై పోలీసుల దర్యాప్తు



మంచిర్యాల, బతుకమ్మ:మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో నకిలీ మరణ ధృవీకరణ పత్రాల (ఫేక్ డెత్ సర్టిఫికెట్ల) కుంభకోణం కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ప్రభుత్వ వ్యవస్థలను ఆసరాగా చేసుకుని నకిలీ మరణ ధృవీకరణ పత్రాల వ్యవహారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన ఉద్యో గులు, మీ సేవ కేంద్రం నిర్వాహకుడి పాత్ర వెలుగులోకి రావడం స్థా నికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసుకు సంబంధించి మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు రూరల్ సీఐ హనోక్ వెల్లడించారు. అరెస్ట యిన వారిలో ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న శ్రీనివాస్, బూద ఖుర్ద్ గ్రామ కారోబార్ రవి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న ఆనం ద్, సాగర్, మీ సేవ ఆపరేటర్ నరేందర్ ఉన్నారు.శానిటరీ ఇన్‌స్పెక్టర్ పరారీ ఉండగా అతనికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

ముర్తుజా పహిల్వాన్ హత్య



వెబ్ డెస్క్, బతుకమ్మ:హైదరాబాద్‌లో మజ్లిస్ కార్యకర్త ముర్తుజా పహిల్వా న్‌పై దాడి జరిగింది. హిమాయత్ సాగర్ సమీపంలోని కొత్వాల్‌గూడ ఎకో పార్క్ వద్ద సోమవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసు కుంది.సుమారు 8 నుంచి 10 మంది వ్యక్తులు కత్తులతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స అందకముందే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటన స్థానికంగా కలకలం రేపిం ది.ఈ హత్య వెనుక భూ వివాదమా? పాత కక్షలా? అనే అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. భూ వివాదం, పాత కక్షల కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. స్థానికంగా ఉన్ని సిసి టివి ఫుటేజ్ పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ యల్లా సాయిరెడ్డి

అలూర్, బతుకమ్మ:అలూర్ మండలంలోని మిర్జపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు యల్లా సాయిరెడ్డి,అలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేగాం ప్రమోద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా యల్లా సాయిరెడ్డి మాట్లా డుతూ.. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిం చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోం దని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని,కుటుంబ పెద్దను కోల్పోయిన సమ యంలో ఆర్థికంగా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని,అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య,గ్రామ అధ్యక్షులు మురళి,శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ యాదవ్,గొల్ల ముత్తెన్న యాదవ్,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

బాన్సువాడ, బతుకమ్మ : నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌ను బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి తనిఖీ చేశారు. మంగళవారం పిఎస్ ను వార్షిక తనిఖీలో భాగంగా మూడు సంవత్సరాల నేరాల తులనాత్మక గణాంకాలను సమీక్షించడంతో పాటు పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ,నేరాల నియంత్రణ,విధుల నిర్వహణ,ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే అంశాలపై అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రాథమిక పోలీసింగ్ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్రమశిక్షణ,అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్



పనితీరును మరింత మెరుగుపరిచేందుకు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,పోలీసింగ్ ప్రాథమిక సూత్రాలను పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు



కృషి చేయాలని డీఎస్పీ సూచించారు.ఈ వార్షిక తనిఖీలో రూరల్ సీఐ తిరుపతయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిత్య అన్నదానం

ఆర్మూర్, బతుకమ్మ:మణికంఠ సేవా సమితి ఆర్మూర్ ఆధ్వర్యంలో??నగేష్ శర్మ గురుస్వామి ఆశీస్సులతో??అయ్యప్ప ట్రస్ట్ అధినేత అయ్యప్ప శ్రీనివాస్ దాతల సహకారంతో సిద్దుల గుట్ట అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొమ్మిదో రోజు భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప ట్రస్ట్ అధినేత అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో భక్తులకు అన్నదానం చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నదానం మహాదాన మని,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. దాతల సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని,భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు,గురుస్వాములకు,భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఘోర ప్రమాదం..

లారీని వెనుక నుంచిఢీ కొట్టిన కారు. . . దంపతుల దుర్మరణం



వైరా, బతుకమ్మ: హైదరాబాద్ కు చెందిన దంపతులు అన్నవరం దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు..గ్రీన్ ఫీల్డ్ హైవే పై జరిగినరోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం చెందారు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా వైరా మండలం సోమవరం గ్రీన్‌ఫీల్డ్ హైవేపై జరిగింది. హైదరాబాద్ కుచెందిన భార్యాభర్తలు కిషోర్ రెడ్డి,లావణ్య, వారి కుమారుడు ప్రణీత్ తో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనంచేసుకుని తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారు ముందు వెళుతున్నలారీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య భర్తలు కిషోర్ రెడ్డి, లావణ్య మృతి చెందగా తీవ్రంగా గాయపడిన కుమారుడు ప్రణీత్ ను ఖమ్మం ఆస్పత్రికి తరలించిన పోలీసులు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాలు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టిన ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

తన్మయి ఆర్ట్స్ థియేటర్ 36వ వార్షికోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



ఇందూర్, బతుకమ్మ : సాహితీ కళా వేదికలో తన్మయి ఆర్ట్స్ థియేటర్ వారు 36వ వార్షికోత్సవ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. గురువారం స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 6: 30 గంటలకు తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో "కుక్కల బండి" నాటికను ప్రదర్శిస్తున్నారు. రచన పుల్లా చారి, దర్శకత్వం ఎన్ఎల్ వర్ధన్ లు నిర్వహించగా, ముఖ్య అతిథులుగా తన్మయి ఆర్ట్స్ థియేటర్ గౌరవ అధ్యక్షులు కాటం సుదర్శన్, చీఫ్ పాట ర్న్ ఈగ శ్యాంసుందర్ రెడ్డి, రచయిత రావుల పుల్లాచారి లు కార్యక్ర మానికి హాజరవుతున్నారు. నగరంలోని వివిధ నాటక సంస్థల కళాకా రులు, కళాభిమానులు, నాటకాన్ని తిలకించవలసిందిగా కార్యదర్శి లింగం వర్ధన్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి సాయి రెడ్డి, రవికుమార్,కస్తూరి కృష్ణలు కార్యక్రమంలో పాల్గొన్నారు

శబరిమాత ఆలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజలు

తాడ్వాయి, బతుకమ్మ : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడ్వాయి మండల కేంద్రంలోని శబరిమాత ఆలయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి?హారతి సమర్పించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్తీక పౌర్ణమి పవిత్రమైన రోజున అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఎల్లారెడ్డి నియోజకవర్గం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని అమ్మవారినిప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ అవిష్కరణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 సంవత్సరాలు అవుతున్నా సందర్భంగా 50సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకల ప్రారంభ సభ వచ్చే డిసెంబర్ 3న రవీంద్రభారతిలో అత్యంత వైభవంగా జరగనుంది.. ఈ సభకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరణ మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు మహేందర్ అధ్యక్షతన ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బి. చెన్నయ్య ,సంఘం ప్రధాన సలహాదారులు కొమ్మురాజమల్లు మాట్లాడుతూ50 సంవత్సరాల ఘనమైన చరిత్ర అంబేద్కర్



యువజన సంఘంకు వున్నదని సంఘం అనేక పోరాటాలు చేసి ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ కొరకు రాజ్యాంగంలోని కల్పించిన హక్కులను కాపాడటానికి పోరాడిన ఘనమైన చరిత్ర సంఘం స్వంతం అని పేర్కొంటూ..ఎంతో మంది అంబేద్కర్ వారసులను తయారుచేసి సమాజానికి అందించిన చరిత్ర వుందని పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘంతలపెట్టిన స్వర్ణోత్సవాలకు అధికంగా సభ్యులు హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు..ఇందులో బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ బీఐఎన్ జిల్లా కన్వీనర్ మాదారపు రాములు,ఎస్సీ ఎస్టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రమేష్ , తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు దాంపల్లి మురళి,ప్రచార కార్యదర్శి ఉల్లెందుల సంతోష్,మధు,సంఘం నాయకులు కమార్,ప్రవీన్,గంగాధర్,మంద సాయికుమార్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు..

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడికి ఘన సన్మానం

వెల్పూర్, బతుకమ్మ:ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఎస్ జిఎఫ్- 19 సాఫ్ట్ బాల్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి సెలెక్ట్ అయినా వేల్పూర్ గురుకుల విద్యార్థి ఏం. బాలరాజు కళా శాలలో ఘనంగా సన్మానించారు. మంగళ వారం కళాశాల ప్రిన్సిపాల్ వసంత్ రావు, వైస్ ప్రిన్సిపా ల్ వినోద్, పీడి శరత్ , అంతేశ్వర్ సిబ్బం ది కలిసి బాలరాజును సత్కరించారు. ఈనెల 18 నుండి 22 వరకు చండీగడ్ లో జరిగిన జాతీయస్థాయి పోటీలో పాల్గొని కళాశా లకు వచ్చిన సందర్భముగా, ఘనంగా సన్మానించారు.





చేయూత పింఛన్ల పంపిణి



వేల్పూర్,బతుకమ్మ :మండలంలోని రామన్నపేట్ గ్రామంలో మంగళవారం నూతనంగా వచ్చిన చేయూత పింఛన్లు స్థానిక లబ్దిదారులకు అందజేశారు. ఇందులో విడో పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్లు, గీతా కార్మిక పెన్షనలను స్థానిక కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎలుక శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ పంచాయతీ వద్ద పంపిణి చేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై దాడి.. పరారీలో బుల్లెట్ గాయాలు

వెబ్ డెస్క్, బతుకమ్మ:తల్లిని, చెల్లిని వేధిస్తున్నాడని ఓ వ్యక్తిని విచారణ కోసం పోలీస్ స్టేషన్ పిలిపిస్తే , అతడు పోలీస్ స్టేషన్లో పోలీసులపై కత్తితో దాడి చేసి తొమ్మిది మందిని పొడిచాడు. ఢిల్లీ జమా మసీద్ పోలీస్ స్టేషన్లో ఈ ఘోరం జరిగింది . జబీల్ అనే యువకుడు తల్లిని, చెల్లిని చిత్రహింసలు పెడుతున్నాడట. రకరకాల వేధింపులతో వారిని ఇబ్బంది పెడుతుంటే అవి భరించలేక తల్లి, చెల్లి ఇద్దరూ పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. పోలీస్ స్టేషన్లో నబీల్ ను విచారణ పిలిపిస్తే విచారణకు వచ్చిన ఆ యువకుడు నేరుగా పోలీసులపై కత్తితో దాడి చేశాడు . తొమ్మిది మంది పోలీసులుపై దాడి చేయడంతో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి . గాయపడ్డ పోలీసులను రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ కు తరలించారు . ఆ తర్వాత జబీల్ పారిపోయేందుకు ప్రయత్నం చేయడంతో ఓ ఇరుకైన సందులో పోలీసులకు ఎదురుపడ్డాడు. పోలీసులు లొంగిపోమని చెప్పిన వినకపోవడంతో కాల్పులు జరిపారు. 9 రౌండ్లు కాల్పులు జరపగా గాయపడ్డాడు. ప్రస్తుతం అతడు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది . హాస్పిటల్లో చేర్చి చికిత్స అందిస్తున్నారు

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజామాబాద్ సిటి, బతుకమ్మ:నిజామాబాద్ నగరంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ వినాయక్ నగర్ పరిధిలోని 11 కేవీ వినాయక నగర్ 2 ఫీడర్పై , ఆర్యనగర్ 2 ఫీడర్స్ టవర్స్ పనుల చేయడానికి అవసరమైన నిర్వహణ పనులు చేపట్టనున్నందున 25న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎడిఇ 3 వినోద్ తెలిపారు. బుధవారం నగరంలోని విశాల్ మార్ట్ ఏరియా , ఓల్డ్ పోలీస్ స్టేషన్ ఏరియా , అభిరుచి స్వీట్ హోమ్ , త్రిమూర్తి ఏరియా , బిఎస్ ఎన్ఎల్ ఆఫీస్ ప్రాంతాలలో కరెంట్ కోతలు విధించబడుతుందని తెలిపారు. కావున పై ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి,ముందస్తు ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా ఎడిఇ వినోద్ కోరారు..

సిర్నాపల్లి లో రైల్వే ట్రాక్ వద్ద నిల్గాయ్ మృతి



ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి రేంజ్ సిర్నాపల్లి వెస్ట్ బీట్ పరిధిలో రైల్వే ప్రమాదంలో నీల్గాయ్ మృతి చెందిందినట్లు ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ తెలిపారు.మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఎఫ్ఆర్ వో రవి మోహన్ భట్ తో అన్నాన్ పల్లి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మానస, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాకేష్, సిర్నాపల్లి వెస్ట్ బీట్‌తో కలిసి సిర్నాపల్లి వెస్ట్ బీట్ కంపార్ట్‌మెంట్ 433 పరిధిలోని సిర్నాపల్లి గిద్ది రోడ్డు సమీపంలో గల రైల్వే ట్రాక్ ఎక్స్ ప్రెస్ రైలు ఢీకొనడం వల్ల ఒక నీల్గాయ్ మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందన్నారు. సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి, వెటర్నరీ డాక్టర్ ద్వారా పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందని, అనంతరం సంబంధిత వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వన్యప్రాణుల రాకపోకలకు అనుకూలమైన మార్గాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుని వన్యప్రాణుల ప్రాణనష్టం సంభవిస్తోందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా సంబంధిత రైల్వే అధికారులు రైల్వే ట్రాక్‌ల వెంట చైన్‌లింక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, వన్యప్రాణుల సురక్షిత రాకపోకలకు అవసరమైన బ్రిడ్జిలు అండర్‌పాస్‌లు నిర్మించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

టీపీసీసీ మహిళ ప్రధాన కార్యదర్శిని కలిసిన కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు



కామారెడ్డి, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గడ్డం ఇందుప్రియని కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆకుల కల్పన మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమితులైన గడ్డం ఇందుప్రియని ఆమే నివాసంలో కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆకుల కల్పన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. మహిళల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ పై అధికార పార్టీ ఎమ్మెల్యే పేధింపులు..!

ఇరకాటంలో తమీళనాడు టివికే సర్కార్



వెబ్ డెస్క్, బతుకమ్మ:తమిళనాడులో ఓ కీచక ఎమ్మెల్యే లైంగిక వేధింపుల బండారం బట్టబయలు అయింది. అతడు వేధింపుల బారిన పడ్డ మహిళ ఎవరో కాదు.. సాక్షాత్ జిల్లా కలెక్టర్. దీంతో ఇప్పుడు అధికార పార్టీ టీవీకే ఇరకాటంలో పడింది. ముఖ్యమంత్రి విజయ్ కు సంకట ఈ సమస్యగా మారింది. కలయికురుచ్చి జిల్లా కలెక్టర్ పద్మజకు, అరుల్ విగ్నేష్ అనే ఓ ఎమ్మెల్యే జ నేరుగా మెసేజ్ లు పెట్టడం మొదలు పెట్టాడు. మీరు చాలా బాగుంటారు, చీరగట్టితే బాగుంటుంది, మీ హెయిర్ స్టైల్ బాగుంటుంది, మీ మాట బాగుంటుంది.. అంటూ మెసేజ్ లు పెట్టడం మొదలు పెట్టడంతో జిల్లా కలెక్టర్ నేరుగా హైకోర్టుకు ఫిర్యాదు చేశారు. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు అతడు పై మహిళా వేధింపుల చట్టం కింద కేసు కూడా నమోదయింది. హైకోర్టు కూడా ప్రభుత్వం న్యాయవాదిని పిలిపించి , ఈ కేసు విషయమై సమగ్రమైన నివేదిక తమకు అందించాలని ఆదేశించింది. ప్రతిపక్ష డిఎంకె పార్టీ నాయకుడు స్టాలిన్ కూడ తీవ్ర స్థాయిలో స్పందించారు. విజయ్ ప్రభుత్వంలో జిల్లా మహిళా జిల్లా కలెక్టర్ కె రక్షణ లేకపోతే ఇక సాధారణ మహిళల పరిస్థితి ఏంటి అని ఆయన నిలదీశారు. ఇప్పుడు ఈ ఉదంతంపై తమిళనాడులో రాజకీయ దుమారం రాజుకుంది. ఎమ్మెల్యే అరుల్ విగ్నేషన్ పై ఏమి తీసుకుంటారో చూడాల్సి ఉంది

గోవింద.. గోవిందా ...









కార్తీక మాస శ్రీమన్నింబల లక్ష్మినరసింహుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రమైన భీమగల్ నింబాచల క్షేత్రం (లింబాద్రిగుట్ట)గోవింద నామస్మరణతో స్వామి రథోత్సవం భక్తజనుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. స్వామివారి రథోత్సవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.నవంబర్ 15 నుంచి కొనసాగుతున్న ఈ బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం అత్యంత విశిష్టమైన ఘట్టంగా కాగా, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నంబి పార్థసారథి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకులు శాస్త్ర బద్ధంగా మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య లక్ష్మి స్వరూపంగా చెప్పబడే రథనికి ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. గరుత్మంతుడు, వాయుపుత్రుడు తదితర దేవతా శక్తులను రథం పైకి ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు, హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పుష్పాలు, విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథంపై స్వర్ణాభరణాలతో అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో తెచ్చి రథం పై ప్రతిష్ఠించారు. తధానంతరం అష్టదిక్పాలకులకు బలి ప్రధానం నిర్వహించిన అనంతరం గోవిందా.. గోవిందా అంటూ భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం రథానికి కట్టిన త్రాళ్లతో భక్తులు లాగగా అంగరంగ వైభవంగా రథ బ్రమణం సాగింది.రథోత్సవాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే భక్తులు గర్భాలయంలో కొలువైన స్వర్ణాలంకార భూషితుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ, స్వర్ణాభరణాలతో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఇలావేల్పుగా , భక్తుల కొంగు బంగారంగా కొలువైన నరసింహుని దర్శించుకొని భక్తులు భక్తి పారావశ్యంలో, ఆనందంలో మునిగిపోయారు.కార్తీక మాస పవిత్రతకు ప్రతీకగా నిలిచిన ఈ బ్రహ్మోత్సవాలు నింబాచల క్షేత్రానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చాయి. కొండపై ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, హరినామస్మరణలు, భజనలు, మంగళవాయిద్యాల నాదాలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. స్వామివారి రథాన్ని దర్శించుకోవడం, రథోత్సవంలో పాల్గొనడం పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మిక వైభవం కలగలిసిన ఈ వేడుక నింబాచల క్షేత్రంలో పండుగ వాతావరణాన్ని నింపింది.

రథోత్సవానికి భారీగా భక్తులు తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో భీమ్‌గల్ సీఐ పొన్నం సత్యనారాయణ గౌడ్, ఎస్సై చీరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గర్భాలయ మెట్ల మార్గం వద్ద భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. రథోత్సవం ప్రశాంతంగా ముగిసే వరకు పోలీసులు పకడబంది బందోబస్తును ఏర్పాటు చేశారు .ఈ ప్రాంత భక్తుల ఇలావేల్పు అయిన లింబన్న స్వామి రథోత్సవంలో పుర ప్రముఖులు పాల్గొని మొక్కులను చెల్లించుకొన్నారు. ఇందులో భాగంగా బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బొదిరే నాగమణిస్వామి, వైస్ చైర్మన్ జె జె లత నర్సయ్య, స్టేట్ మినరల్ డెవోలోప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, బీజేపీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ఏలేటి మల్లికార్జున్ రెడ్డిలు, ప్రముఖ సీనీ నిర్మాత దిల్ రాజ్ కుటుంబ సభ్యులు, తహసీల్దార్ కిరణ్, ఎంపిడీఓ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









